ప్రజాశక్తి

గురువారం మే 2 2024 8 పేజీలు

శ్రీకాకుళం



పోలింగ్ నాటికి వీరు ఎటో..?

(4, 5లో)

అరుణ పతాక రెపరెపలు

- జిల్లావ్యాప్తంగా పతాకావిష్కరణలు
- ఘనంగా కార్మిక దినోత్సవం
- మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు



అరుణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీనివాసు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లావ్యాప్తంగా అరుణ పతాకం రెపరెపలాడింది. పైడిభీమవరం, రణస్థలం, ఎచ్చెర్ల, పలాస పారిశ్రామికవాడలతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో పతాకావిష్కరణలు చేపట్టారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, టిఎన్‌టియుసి వాటి అనుబంధ సంఘాలు, పారిశ్రామికరంగ, ఇతర కార్మికులు మే డే ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో సమరశీల పోరాటాలు

మే డే స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. నగరంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో మే డే పతాకాన్ని సీనియర్ నాయకులు కె.శ్రీనివాసు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అన్ని ఖండాల్లో ఎగిరే ఒకే ఒక జెండా ఎర్ర జెండా మాత్రమే అని అన్నారు. ప్రపంచంలో అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపింది ఎర్ర జెండా మార్క్సిజం మాత్రమేనని స్పష్టం చేశారు. మార్క్సిజానికి (మిగతా...2లో)



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

రెండో దశ ర్యాండమైజేషన్ పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం, శ్రీకాకుళం, ఆమదాలవలస, నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఇవిఎంల రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు శేఖర్ విద్యార్థి సమక్షంలో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇవిఎంల రెండో దశ ర్యాండమైజేషన్‌ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, ఎన్నికల పరిశీలకుల పర్యవేక్షణలో ఆన్‌లైన్ విధానం ద్వారా పూర్తి పారదర్శకంగా ర్యాండమైజేషన్ పూర్తి చేశామన్నారు. ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి మాట్లాడుతూ మొదటి దశ ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో, రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ (మిగతా...2లో)



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

ఇవిఎంల భద్రతపై ప్రత్యేక దృష్టి

- ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి
- స్ట్రాంగ్‌రూమ్ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఇవిఎం)ల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌తో కలిసి చిలకపాలెంలోని శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లాలో పార్లమెంట్, శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించిన ఇవిఎంల స్ట్రాంగ్‌రూమ్ ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. పలు నియోజకవర్గాల నుంచి వచ్చే బస్సుల ప్రవేశము, నిష్క్రమణ, వాహనాల పార్కింగ్ (మిగతా...2లో)

పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

ఎస్‌పి జి.ఆర్ రాధిక

ప్రజాశక్తి - ఎచ్చెర్ల, నరసన్నపేట

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎచ్చెర్ల, రణస్థలం మండలాల్లోని కుప్పిలి, కొచ్చర్ల, బుడగట్లపాలెంలోని పోలింగ్ కేంద్రాలను ఎస్‌పి జి.ఆర్ రాధిక బుధవారం పరిశీలించారు. నరసన్నపేట మండలంలోని ఉర్లాం, చెన్నపురంలో పోలింగ్ కేంద్రాలను పరిశీఇంచారు. భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు, భౌగోళిక పరిస్థితులను పర్యవేక్షించి రూట్ మ్యాప్‌పై ఆరా తీశారు. పోలింగ్ రోజు 13న ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్యూలైన్లు, భద్రతాపరమైన అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.



రూట్‌మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎస్‌పి రాధిక



మాట్లాడుతున్న ధర్మాన ప్రసాదరావు

ఉత్తరాంధ్ర ద్రోహి చంద్రబాబు

- ఈ ప్రాంత ప్రజలను ఓటు అడిగే హక్కే లేదు
- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఉత్తరాంధ్ర ద్రోహి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు విమర్శించారు. ఈ ప్రాంత ప్రజలను నిలువునా మోసం చేశారని ధ్వజమెత్తారు. నగరంలోని హయాతీనగరంలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రాజధాని పేరిట అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకున్నారు తప్ప ఈ ప్రాంతాన్ని, ఈ ప్రాంత వాసుల ఆకాంక్షలను ఏనాడూ నెరవేర్చలేదన్నారు. అలాంటి చంద్రబాబు ఇవాళ మళ్లీ ఓటు అడిగేందుకు వస్తున్నాడని, ఈ ప్రాంత వాసులకు ఓటు అడిగే హక్కు ఆయనకు ఎక్కడ ఉందని ప్రశ్నించారు.

మేనిఫెస్టో అంటే రంగుల కాగితం కాదన్నారు. అదో పవిత్ర గ్రంథంగా భావించి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాకనే ఓటు వేయాలని ప్రజల ముందుకు వస్తున్నామన్నారు. చంద్రబాబుకు ఆ ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం 23 సంస్థలు కేటాయిస్తే, వాటిలో ఏ ఒక్కటీ జిల్లాకు కేటాయించిన దాఖలాల్లేవన్నారు. టిడిపి కూటమి విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టోలో ఉన్నవన్నీ దొంగ హామీలన్నారు. మేనిఫెస్టో దొంగది, చంద్రబాబు అమలు చేయరు కాబట్టే బిజెపి బొమ్మ వేయొద్దని వారు చెప్పారని తెలిపారు. ఆ మూడు పార్టీలకు కామన్ ఐడియాలజీ లేదన్నారు. చంద్రబాబు మోసకారి నైజానికి ఇది తార్కాణమన్నారు.

ఎన్నికల ఉల్లంఘనలపై ఫిర్యాదులకు అవకాశం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సాధారణ ఎన్నికలను జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు యంత్రాంగం కృషి చేస్తోందని శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు శేఖర్ విద్యార్థి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించి శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలోనే కాకుండా శ్రీకాకుళం, ఆమదాలవలస, నరసన్నపేట నియోజకవర్గాలకు చెందిన ఫిర్యాదులను, అర్జీలను రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, సాధారణ ప్రజలు సమస్య తీవ్రతను బట్టి తనను నేరుగా గానీ, ఫోన్ ద్వారా గానీ ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. శ్రీకాకుళం అరసవల్లి మిల్లు కూడలి వద్ద ఉన్న సన్‌రైజ్ హోటల్‌లో తాను ప్రతిరోజు ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. తనను నేరుగా గానీ 9032923131 ఫోన్ నంబరును గానీ సంప్రదించవచ్చని తెలిపారు.

కుమారునికి ఉరి వేసి

తండ్రి ఆత్మహత్య

- భార్యతో మనస్పర్థలే కారణం
- పోలీసుల దర్యాప్తు

(వార్త...3లో)

మొదటి పేజీ తరువాయి

అరుణ పతాక రెపరెపలు

మించిన సిద్ధాంతం మరొకటి లేదన్నారు. కార్మిక వర్గం తరతరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసిందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం ప్రజల డబ్బుతో నిర్మించిన ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టిందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం తదితర వాటిని పథకం ప్రకారం ధ్వంసం చేస్తుందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా వారి భూములను కార్పొరేట్లకు కట్టబెట్టాలని ప్రయత్నిస్తోందన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసిందని విమర్శించారు. బిజెపి, దానితో పొత్తు పెటుకున్న టిడిపి, జనసేన... తొత్తుగా ఉన్న వైసిపికి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.ప్రభాకరరావు, ఎన్.గోపి, పొందూరు చంద్రరావు, ఆర్.ప్రకాష్, వెంకటరావు పాణిగ్రహి, ఎ.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రెండో దశ ర్యాండమైజేషన్ పూర్తి

రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో పూర్తయిందన్నారు. తొలి దశలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కేటాయించడమైందని, రెండో దశలో ఇవిఎంలను పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయింపు చేస్తారని వివరించారు. సమావేశంలో ఆమదాలవలస రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, డిఆర్ఒ ఎం.గణపతిరావు, శ్రీకాకుళం, నరసన్నపేట ఆర్ఒలు సిహెచ్ రంగయ్య, రామ్మోహన్, ఇవిఎంల నిర్వహణ నోడల్ అధికారి, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సుధ, సమగ్ర శిక్ష ఎపిసి ఆర్.జయప్రకాష్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వతంత్ర అభ్యర్థులు పాల్గొన్నారు.

ఇవిఎంల భద్రతపై ప్రత్యేక దృష్టి

స్థలాలను పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు. నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు హాళ్లను పరిశీలించారు. శాసనసభ నియోజకవర్గాలకు, పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఎలా భద్రపరుస్తున్నారన్న వివరాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీసు బందోబస్తు, సిసి కెమెరాలు అగ్నిమాపక యంత్రాలు తదితర భద్రతా ఏర్పాట్ల వివరాలను పరిశీలించారు. పర్యటనలో సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, శ్రీకాకుళం ఆర్‌డిఒ సిహెచ్.రంగయ్య, సుడా వైస్ చైర్మన్ ఓబులేసు, ఆర్అండ్‌బి ఎస్ఇ, శిక్షణా తరగతుల నోడల్ అధికారి బాలాజీ ఇతర అధికారులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచడంలో భాగంగా మహిళలు పెద్దఎత్తున భాగస్వాములయ్యేందుకు వీలుగా స్వీప్ ఆధ్వర్యాన నగరంలోని పురపాలక ఉన్నత పాఠశాల మైదానంలో మహిళలకు ముగ్గులు, వంటల పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీలు ఆకట్టుకపోవడంతో పాటు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాయి. నగరపాలక సంస్థ కమిషనర్ తమీమ్ అన్సారియా, డిఆర్‌డిఎ పీడీ ఎం.కిరణ్‌కుమార్, బిసి కార్పొరేషన్ ఇడి గడ్డెమ్మ పోటీలను పర్యవేక్షించారు. న్యాయ నిర్ణేతలుగా జిల్లా ఉపాధి కల్పనాధికారి కె.సుధ, వికలాంగుల శాఖ ఎడి కవిత, ప్రోగ్రాం కోఆర్డినేటరు భాగ్యలక్ష్మి, కెవికె డైరెక్టర్ ప్రసన్నకుమారి వ్యవహరించారు. ముగ్గుల పోటీల్లో కె.రత్నంకు ప్రథమ, ఎం.శ్రీలక్ష్మికి ద్వితీయ, ఎం.రేవతికి తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. వంటల పోటీల్లో ఎల్.పద్మ, టి.గౌరీ, కె.కవిత ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు.

కంట్రోల్‌రూమ్ పరిశీలన

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఎన్నికల సాధారణ పరిశీలకులు శేఖర్ విద్యార్థి కలెక్టరేట్‌లోని ఎన్నికల కంట్రోల్‌రూమ్‌ను బుధవారం సందర్శించారు. సి-విజిల్, 1950 ఫిర్యాదుల నమోదు, ఎఫ్ఎస్‌సి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ రోజువారీ కార్యకలాపాలను పరిశీలించారు. ఆయా విభాగాల నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్‌కు రోజువారీ పంపాల్సిన నివేదికలను నిర్ణీత సమయంలోగా ఆన్‌లైన్ ద్వారా చేరవేయాలని సూచించారు. పరిశీలకుల వెంట కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు తదితరులున్నారు.

FORMAT C-1
(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, (TV) DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India & Anr.)

Name and address of candidate : **Duvvada Srinivas, S/o.Late Krishna Murty, 1-291, Venkateswara Colony, Tekkali Post, Tekkali town & Mandal, Srikakulam Dist, A.P. - 532201.**

Name of Political Party : **YUVAJANA SHRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**

(Independent candidates should write ''Independent'' here)

Name of Election : **GENERAL ELECTIONS HOM/ APLA - 2024.**

Name of Constituency : **03 - TEKKALI ASSEMBLY CONSTITUENCY.**

I, DUVVADA SRINIVAS (Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

	Pending criminal cases		Details about cases of conviction for criminal offences		
Sl. No .	Name of Court	Case No.and Status of case	Section(s) of Acts Concerned and brief description of offense(s)	Name of Court & Date (s) of order (s)	Description of Offense (s) & punishment imposed
1	Before The Hon'ble Asst. Sessions Judge Court, Tekkali	Cr.No.12/11 Numbered as S.C. No.124/2018, pending with Naupada Police Station, Santhabommali Mandal, Srikakulam Dist. Status of Case : For Framing of Charges	Sec. 147, 148, 307, 332, 353, 120-B, r/w sec.149 IPC. Sec.3&5 of PDP Act. and Under Sec.7(1) (d) of Criminal Amendment Act.	Not Applicable	Not Applicable
2	Before The Hon'ble Asst. Sessions Judge Court, Tekkali	Cr.No.4/11 Numbered as S.C. No.82/2019, pending with Santhabommali Police Station, Santhabommali Mandal, Srikakulam Dist. Status of Case: For Framing of Charges.	Sec. 147, 148, 353, 341, 506, 120-B, 307 IPC r/w. Sec.149 IPC. Sec.3&5 of PDP Act. And Under Sec. 7(1) (d) of Criminal Amendment Act.	Not Applicable	Not Applicable
3	Before The Hon'ble Asst. Sessions Judge Court, Tekkali	Cr.No.16/11 Numbered as S.C. No.24/2020, pending with Naupada Police Station, Santhabommali Mandal, Srikakulam Dist. Status of Case: For Framing of Charges.	Sec. 147, 148, 188, 307, 332, 353, 120-B, 435, 436 r/w Sec.149 IPC. Sec.3 of PDP Act.	Not Applicable	Not Applicable
4	Before The Hon'ble Judicial First Class Magistrate Court, Kotabommali .	Cr.No.17/11 Numbered as P.R.C.No.. 11/2017, pending with Naupada Police Station, Santhabommali Mandal, Srikakulam Dist. Status of Case: For committal to the sessions court.	Sec. 147, 148, 188, 307, 332, 353, IPC, r/w sec.149 IPC Sec.3 of PDP Act.	Not Applicable	Not Applicable
5	Before the Subdivisional Magistrate, Parlakhimidi , Gajapathi Dist, Odisha.	2(c) C.C.No.9/10 pending with Mines Office, Parlakhimidi, Gajapathi Dist, Odisha.	Under Sec.22 of M.M (D&R) Act.1957 & rule 68-1 (ii) OMMC, Rule 2004.	Not Applicable	Not Applicable

తరువాయి 3 పేజీలో..

ఉత్సాహంగా మే డే వేడుకలు



రణస్థలం : ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులు


జి.సిగడాం : ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి- రణస్థలం

మే డే స్ఫూర్తితో హక్కుల సాధనకై ఉద్యమించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పైడిభీమవరం పారిశ్రామిక ప్రాంతంలో సిఐటియు ఆధ్వర్యంలో స్ఫూర్తివంతంగా నిర్వహించారు. అరబిందో ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, శ్యాంపిస్టన్స్ ప్లాంట్-2, యునైటెడ్ బ్రేవరీస్, ఫ్రింజ్ లేబొరేటరీస్ పరిశ్రమ వద్ద, పైడిభీమవరం సిఐటియు కార్యాలయం వద్ద, రణస్థలంలో మే డే జెండాలు ఆవిష్కరణ చేసి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణ కోసం, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ వద్ద జరిగిన మేడే జెండా ఆవిష్కరణ, సభలో డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.ఎల్.నాయుడు, ముక్కు ఈశ్వరరావు, శ్యాంక్రగ్ పిస్టన్స్ అండ్ రింగ్స్ ప్లాంట్-2 వద్ద జరిగిన మేడే కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.అప్పలనర్సయ్య, జి.కిరణ్, అరబిందో ఫార్మా వర్కర్స్ యూనియన్ జె.శ్యామలరావు, గంగరాజు యునైటెడ్ బ్రేవరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యుబి పరిశ్రమ వద్ద జరిగిన మేడే కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఐ.నారాయణ రావు, జె.గంగరాజు, ఫ్రింజ్ లేబొరేటరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫ్రింజ్ లేబొరేటరీస్ పరిశ్రమ వద్ద జరిగిన మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్.లక్ష్మణరావు, పి.త్రినాథ్, రణస్థలం మండల కేంద్రంలో జరిగిన మేడే కార్యక్రమం లో సిఐటియు నాయుకులు వెలమల.రమణ,గొర్లె. కష్ణ, పి.మహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యాన జెండాను ఆవిష్కరించారు. కళాసీ సంఘం ఆధ్వర్యాన పెద్దపాడు, బలగ, డైమండ్ పార్కు వద్ద, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రిమ్స్ కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ యూనియన్ ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యాన న్యూకాలనీలో ఉన్న డైమండ్ పార్క్ వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశాల్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.కష్ణమూర్తి, సిఐటియు జిల్లా కోశాధికారి ఎ.సత్యం, శ్రీకాకుళం టౌన్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, హాజరై మాట్లాడారు. కార్యక్రమాల్లో పోస్టల్ యూనియన్ నాయకులు చంద్రశేఖర్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.గణేష్, ఎన్.బలరాం, రిమ్స్ కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సూర్యనారాయణ, ఎన్.శ్రీను, ఆర్. చిన్నారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రవి, సంతోషి కుమారి, కళాసీ సంఘం జిల్లా నాయకులు బి.చిన్నారావు, లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎం.హరనాథ్, ఎ.కామేశ్వరరావు, ఎం.ఆదినారాయణ మూర్తి, భీమారావు, మహేష్, పట్నాయక్ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన

మే' డే వేడుకలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన క్లబ్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్, క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, జోన్ చైర్మన్ బి. దేవభూషణరావు, సెక్రటరీ టి.రాంగోపాల్, సభ్యులు పాల్గొన్నారు.

టిఎన్‌టియుసి ఆధ్వర్యాన

టిఎన్‌టియుసి ఆధ్వర్యాన నిర్వహించిన మేడే వేడుకల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షులు దొండపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎఐటియుసి ఆధ్వర్యాన

నగరంలోని రామలక్ష్మణ కూడలి వద్ద ఎఐటియుసి గౌరవాధ్యక్షులు చిక్కాల గోవిందరావు ఎర్రజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు డోల శంకరరావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి కార్యాలయంలో

ఎచ్చెర్ల: మండలం కుశాలపురం ఇండస్ట్రీ ఏరియాలోని ప్రజాశక్తి శ్రీకాకుళం ఎడిషన్ కార్యాలయంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. సిఐటియు సీనియర్ నాయకులు భవిరి కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజా కళాకారుడు రామచంద్రరావు పలు అభ్యుదయ గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో ఎడిషన్ మేనేజర్ పి కామినాయుడు, స్టాఫ్ రిపోర్టర్ టి భీమారావు, ఎడివిటి ఇన్‌ఛార్జి టి.బుజ్జిబాబు, ప్రజాశక్తి ఉద్యోగులు, సిబ్బంది, పారిశ్రామిక ప్రాంత


ఆమదాలవలస : జెండా ఎగురవేస్తున్న జనార్ధనరావు



పొందూరు : జెండాను ఎగురవేస్తున్న సిఐటియు నాయకులు

కార్మికులు పాల్గొన్నారు.

మండల కేంద్రంతో పాటు వివిధ పరిశ్రమల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మేడే పతాకావిష్కరణలు, సభలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు వై.ఆదినారాయణ, పి.దుర్గాప్రసాద్, గోపాలుడు, ఎల్.అశోక్, రామప్పడు, మాన్యం, రమణ, డి.బంగార్రాజు, లక్ష్మణరావు, పి.జగ్గారావు, జనార్ధనరావు పాల్గొన్నారు.

ఆమదాలవలస : మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు కె.నాగమణి, జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు బొడ్డేపల్లి జనార్ధనరావు అన్నారు. మే డే ను పురస్కరించుకొని వ్యవసాయ మార్కెట్ కమిటీ, మున్సిపల్ కార్మికుల మస్టర్ పాయింట్ వద్ద జెండాలను ఎగరవేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు పంచాది లతాదేవి, భూలక్ష్మి, తాడి సంతోష్, కళాసిల జట్టు యూనియన్ లీడర్ రమణ, కార్యదర్శి గుండ లోకేష్, కెవికె అవుట్ సోర్సింగ్ సంఘ నాయకులు చిట్టిబాబు, యుగంధర్ పాల్గొన్నారు.

జి.సిగడాం: మే డే స్ఫూర్తితో హక్కుల సాధనకై ఉద్యమించాలని సిఐటియు నాయుకులు వెలమల రమణ, గొర్లె కృష్ణ అన్నారు. మేడే సందర్భంగా జి.సిగడాంలో జెండా ఆవిష్కరించారు. రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

పొందూరు: మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కులను కాపాడుకోవడంతో పాటు, సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ అమ్మన్నాయుడు అన్నారు. మండలంలో పలుచోట్ల మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యలక్ష్మి పోల్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పేడాడ అప్పలనాయుడు, కర్నేన గోవిందరావు, రాధాకృష్ణ, బి.లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.


శ్రీకాకుళం అర్బన్ : మాట్లాడుతున్న మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు


ఎచ్చెర్ల : ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కృష్ణమూర్తి


మృతి చెందిన అప్పలనాయుడు, రేవంత్

కుమారునికి ఉరి వేసి..

తండ్రి ఆత్మహత్య

లాభాంలో విషాదఛాయలు

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని లాభంలో బుధవారం తండ్రి, కొడుకు ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు అందించిన వివరాల మేరకు లాభాంకు చెందిన పప్పుల వెంకట అప్పలనాయడు భార్య చంద్రావతి కుమారుడు రేవంత్‌తో కలిసి లాభంలో జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే భార్యా భర్తలైన వెంకట అప్పలనాయుడు, చంద్రావతి మధ్య కొంతకాలంగా మనస్పర్ధలు చెల రేగడంతో భార్య భర్తలు ఇద్దరు విడివిడిగా జీవనం కొనసాగిస్తున్నారని స్థానికులు తెలిపారు. మృతుడు అప్పల నాయుడు తన తల్లి సత్యవతితో కలిసి ఉంటున్నాడు. అయితే ఏళ్లు గడుస్తున్న భార్య చంద్రావతి భర్త వద్దకు రాకపోవడంతో భర్త అప్పలనాయుడు మనస్తాపం చెంది మానసిక వేదనతో కుమారుడైన రేవంత్‌ను ముందుగా ఉరివేసి అనంతరం అప్పలనాయుడు కూడా అదే హుక్కెంకు ఉరివేసుకున్నాడని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం బుధవారం సాయంత్రానికి తమకు తెలిసిందని, వెంటనే పోలీసులకు సమాచారం అందించామని స్థానికుల పేర్కొన్నారు. ఈ విషయంపై స్థానిక పోలీసులకు వివరణ కోరగా తమకు కూడా సమాచారం అందిందని విచారణ చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

క్రేన్ ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి- పొందూరు

మండలం రాపాక కూడలి సమీపంలో ఇండేన్ గ్యాస్ గొడౌన్ వద్ద బుధవారం సాయంత్రం క్రేన్ ఢీకొని పట్టణంలోని గాంధీ నగర్‌కు చెందిన కొప్పల రాములు(75) అనే వృద్ధుడు మృతి చెందినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ప్రమాదం సమీపంలో వృద్ధుని మనవరాలు రహదారి పక్కన కళ్లద్దాలు, టోపీలు అమ్ముతుందని, అక్కడి నుంచి నీరు తాగేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా క్రేన్ ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడి కొన ఊపిరితో ఉన్న వృద్ధుడిని 108 వాహనం ద్వారా శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్ది సమయానికి మృతి చెందినట్లు తెలిపారు. అప్పటివరకూ తమ వద్దే ఉన్న తాత ఒక్కసారిగా రహదారిపై రక్తపు మడుగులో పడి ఉండడంతో మనవరాళ్లు తీవ్రంగా రోధించారు. ప్రమాదానికి కారణమైన క్రేన్ డ్రైవర్ పారిపోతుండగా స్థాని కులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.


రోదిస్తున్న కుటుంబసభ్యులు

2వ పేజీ తరువాయి

ప్రశాంతంగా పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి- పలాస


పరిశీలిస్తున్న ఎంపిడిఒ వైకుంఠరావు

మండలంలో 6403 పింఛన్లు ఉండగా, అందులో 1709 పింఛన్లు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నామని ఎంపిడిఒ మెట్ట వైకుంతరావు తెలిపారు. మండల ంలోని బ్రాహ్మణతర్ల, లక్ష్మీపురం, బంటుకొత్తూరు, అమలకుడియా, గరుడఖండి తదితర పంచాయతీల్లో బుధవారం పింఛన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. మండలంలో 20 మంది లబ్ధిదారులు మృతి చెందినట్లు గుర్తించామని చెప్పారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికి 1709 పింఛన్లకు గాను, 1341 పింఛన్లు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మణ రేఖ, విఆర్ఒ సోమేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ చాణక్య, ప్రసన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి- నరసన్నపేట

నరసన్నపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పేరాడ పరమేశ్వరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి నరసింహమూర్తి బుధవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి తమ చేపట్టిన పథకాలు, చేపట్టబోయే పథకాలను వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం గ్రామానికి సమీపంలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఉపాధి పనులు కాంగ్రెస్ పార్టీ హయంలోనే వచ్చిందని వివరించారు. కార్యక్రమంలో ఎపి అధికార ప్రతినిధి దిలీప్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు కొరాయి ప్రసాద్, సారవకోట మండల అధ్యక్షుడు మామిడి సత్యనారాయణ పాల్గొన్నారు.



'ఉపాధి' కూలీలతో మాట్లాడుతున్న పరమేశ్వరరావు





మాట్లాడుతున్న గొండు శంకర్

కెఆర్ స్టేడియం ఎందుకు పూర్తి చేయలేదు?

టిడిపి అభ్యర్థి గొండు శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కోడిరామ్మూర్తి స్టేడియం నిర్మాణాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారో ధర్మాన సమాధానం చెప్పాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియంను బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వాకర్స్‌క్లబ్ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో మంది జాతీయస్థాయి క్రీడాకారులను అందించిన స్టేడియం శిథిలావస్థకు చేరుకోవడంతో నాటి టిడిపి ప్రభుత్వం పునర్నిర్మాణానికి పూనుకుందన్నారు. అప్పటి ప్రతిపక్ష నేతగా వున్న ధర్మాన ఎన్నికల ముందు పనుల జాప్యంపై నగరంలో ర్యాలీ నిర్వహించి టిడిపి ప్రభుత్వంపై ఆరోపణలు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. నిజంగా ధర్మానకు స్టేడియంపై చిత్తశుద్ధి ఉంటే అయిదేళ్లలో ఎందుకు పూర్తిచేయలేదో చెప్పాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే స్టేడియం పూర్తి చేసి క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తామన్నారు.

కెల్ల వీధిలో ఎన్నికల ప్రచారం

టిడిపి మ్యానిఫెస్టోను చూసి ప్రజలు కూటమి అభ్యర్థులను గెలిపించాలని గొండు శంకర్ కోరారు. నగరంలోని కెల్లవీధిలో ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలభిషేకం చేసారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ అయిదేళ్ల పాలనలో సిఎం జగన్ రూ.13వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారని ఆరోపించారు. పెరిగిన ధరలు, పన్నులు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై దాదాపు రూ.8 లక్షల భారం పడనుందన్నారు. ప్రచార కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కెల్ల కొండబాబు, మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, డివిజన్ నాయకులు కెల్ల వెంకట రాజేష్, కెల్ల కిషోర్ కుమార్ (చిన్ని), వివిధ డివిజన్ల ఇన్‌ఛార్జిలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడాడ ఉపాధి కూలీలతో

గార మండలం వాడాడలో ఉపాధి పనులు జరుగుతున్న పని ప్రదేశాల్లో కూటమి అభ్యర్థి గొండు శంకర్ తరపున ఆయన భార్య స్వాతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

పేదల కోసం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు అన్నారు. మండలంలోని పట్టుపురం, జోడూరు, శేకరాపురం పంచాయతీల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి కంటే టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో వంద రెట్లు మెరుగైందన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, ఎంపీ రామ్మోహన్ నాయుడును గెలిపించాలని కోరారు. మాజీ ఎంపిపి సలాన మోహనరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్‌గౌడ, టిడిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి ప్రతినిధి నంబాల వెంకటరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు బసవ పరమేశ్వర్‌రెడ్డి, అగ్గాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొత్తూరు : మండలంలోని కౌసల్యాపురం, బలద గ్రామాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు కౌసల్యాపురం సర్పంచ్ గానేన గోవిందరావు, బలద మాజీ సర్పంచ్ బోదసింగి వెంకట రమణమూర్తిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే టిడిపి అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కార్యరకమంలో అగతముది అరుణకుమారి, ఎ.మాధవరావు, మతల గాంధీ, సర్పంచ్ ప్రతినిధి మజ్జి వెంకటరావు, సివ్వల లక్ష్మణరావు, బలంగా లింగంనాయుడు, ఆనందరావు, వి.భైరాగినాయుడు పాల్గొన్నారు.



గోవిందరావుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

పోలింగ్ నాటికి వీరు ఎటో?

ఎన్నికల వేళ అటు, ఇటు జంపింగ్‌లు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

రాజకీయాల్లో ఒకప్పుడు ఏ పార్టీకి గెలుపు అవకాశాలు ఉన్నా పార్టీకి బలమైన గాలి వీచేది. ఇప్పుడలా గాలి వీచే పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. గాలి సృష్టించడానికి రాజకీయ పార్టీలు, రాజకీయ నేతలు పడరాని పాట్లు పడుతున్నారు. అనుకూల మీడియాలో ఒకవైపు, సోషల్ మీడియాలో మరోవైపు, మౌత్ పబ్లిసిటీ ద్వారా మరోవైపు.. ఇలా ఎవరికి వారే హైప్ సృష్టించుకోగలుగుతున్నారు. ఎన్నికల సమయంలో బలాబలాలు అంచనాలు వేసుకోవాలంటే వేర్వేరు పార్టీల్లో ఉన్నవారిని చేర్చుకోవాల్సిన అవసరం ఉంటుంది. వారికి ఉన్న కొన్ని ఓట్లు అనుకూలంగా వస్తే విజయవకాశాలు మెరుగుపడతాయి. ఇటీవలకాలంలో నాయకులు చేరికలు కంటే కుటుంబాలు, సామాజిక తరగతుల చేరికలు ఎక్కువయ్యాయి. ఒకపవిడు సర్పంచ్, ఎంపిటిసి, పిఎసిఎస్ ప్రెసిడెంట్ ఇలా హోదాల్లో ఉన్న వ్యక్తుల ఆధ్వర్యాన కొందరు చేరితే... మాజీ సర్పంచ్, ఎంపిటిసి మాజీ సభ్యులు లాంటి హోదాల్లో ఉన్నవారితో మరో పార్టీలో చేరేవారు. ఇప్పుడు సర్పంచ్, ఎంపిటిసి, కౌన్సిలర్ లాంటివారితో జనానికి అవసరం లేదు. వీధుల్లో ఉన్నవారంతా ఒక వైపు చేరడం లేదు. కొన్ని కుటుంబాలు ఒక పార్టీలో చేరితే, మరికొన్ని కుటుంబాలు మరో పార్టీలో చేరుతున్నాయి. ఒకే కుటుంబంలో ఉన్నవారు చేరికలకు ముందు సర్దుబాటు చేసుకుంటున్నారు. అటు అభ్యర్థికి కొంత మంది, ఇటు అభ్యర్థికి కొంతమంది చొప్పున, ఇక ఏదో ఒక రాజకీయ పార్టీలో ఇది వరలో ఉన్నప్పటికీ పార్టీ కార్యక్రమాల్లో దూరంగా ఉన్నవారు మళ్లీ కొత్తగా చేరాల్సింది ఏమీ ఉండదు. అయితే నాయకులు సమక్షంలో మళ్లీ కండువా కప్పుకొనేందుకు మరోసారి తాము ఉన్న పార్టీలోనే మళ్లీ చేరుతున్నారు. ఇక కొన్ని గ్రామాల్లో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఉదయం పర్యటిస్తే అందులో చేరిపోయే కొందరు మధ్యాహ్నామో, సాయంత్రమో అధికార పార్టీ అభ్యర్థి వచ్చేసరికి అందులోనూ చేరిపోతున్నారు. రాజకీయ పక్షాలు కూడా చేరికలపైనే ఎక్కువ దృష్టి సారించాయి. కొందరు స్వచ్ఛందంగా వచ్చి చేరుతుంటే, మరికొందరు చేరికల వెనుక నేతల వ్యూహాలు మరోలా ఉంటుందంది. మొత్తానికి 2024 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చేరికల పర్వం ఊపందుకుంది. అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు ఆ చేరికలు తమ బలమని భావిస్తుంటే... అక్కడికి వెళ్లి చేరిన వారికి అంతగా బలం లేదని ప్రతిపక్షాలు కొట్టిపారేస్తున్నాయి. మరుసటి రోజు ప్రతిపక్ష పార్టీకి చెందిన అభ్యర్థులు కొందరిని చేర్చుకుంటే... అధికార పార్టీ కూడా వాటిని సులువుగా తీసుకుంటున్నాయి. చేరికల పబ్లిసిటీ చేరిన వారికి అవసరమే, పోటీలో ఉన్న అభ్యర్థులకు అవసరమే. దీనితో ఆ గట్టు నుంచి ఈ గట్టుకు చిన్న, చితక నాయకులు కప్పగెంతులు వేస్తున్నారు. అందులోకి వెళ్లి కుప్పిగెంతులు వేస్తున్నారు కూడా. ప్రచారానికి ఇంకా పది రోజులు మాత్రమే వ్యవధి ఉంది. చేరికలకు కూడా దాదాపు ఇంతే సమయం ఉన్నట్టు. ఇప్పటికే వివిధ పార్టీల్లో చేరినవారు పోలింగ్ రోజు నాటికి నిజంగా తమ పార్టీకి ఓటు వేస్తారా, మద్దతు తెలుపుతారా? అనేది కూడా ప్రశ్నార్థకమే. ఒక రాజకీయ పార్టీలో ఎక్కువ సైతం చేరిన వారు ఆ పార్టీకి పనిచేయవచ్చు. ప్రస్తుతం ఏ నాయకుడు వచ్చినా స్వాగతం పలికే పరిస్థితి ఉంది. అయితే తమకు ఇచ్చేది ఏమిటని ఆశించే పరిస్థితి ఉండడం కూడా కనిపిస్తోంది. పార్టీల్లో చేరిన వారు స్థిరంగా ఉంటారా? లేదా? అనేది పోలింగ్ రోజు వరకు సస్పెన్సే. ప్రచారంలో ఎవరు ఎంత పనిచేసినా పోలింగ్ రోజున చేసే పనే ద్వారానే కార్యకర్తను నాయకుడు గుర్తించే అవకాశం ఉంటుంది.





ఎంపీని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

కబ్జాలకు అడ్డాగా పలాస

ఎంపీ రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి- పలాస

పలాసలో వైసిపి నాయకులు చేస్తున్న అరాచకాలు, గొడవలు, భూ కబ్జాలు, దౌర్జన్యాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ ఆధ్వర్యాన మంకినమ్మ ఆలయం నుంచి మదర్ థెరిసా పాఠశాల వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పలువురు ఎంపీ, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష సమక్షంలో టిడిపిలో చేశారు. వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్కఛాన్స్ పేరుతో రాష్ట్రం సర్వనాశినమైందన్నారు. రాష్ట్రాభివృద్ధి చెందాలంటే చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పలాసలో మంత్రి సీదిరి అప్పలరాజు కొండలు, గుట్టలు, వాగులు, వంకలు ఆక్రమించి దోచుకుంటున్నారని ఆరోపించారు. గౌతు శిరీష మాట్లాడుతూ మంత్రి పత్రి సమావేశంలోనూ మాట్లాడుతూ పలాసలో రూ.50 కోట్లు విలువ చేసే రాజా లాడ్జి ఎలా కొనుగోలు చేశారో మంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. ముంబైలో రూ.200 కోట్లు విలువ చేసే మందుల కంపెనీలు ఎలా సంక్రమించాయని ప్రశ్నించారు. పలాసలో దందాలు చేస్తూ వ్యాపారస్తులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీరు సరఫరా చేయలేని పరిస్థితుల్లో మంత్రి ఉన్నారని ఎద్దేవా చేశారు. రైల్వే వంతెనకు రెండోసారి శంకుస్థాపన చేసి కూడా పూర్తిచేయలేకపోయారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు ముక్కలు కావడం ఖాయమన్నారు. సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ, వజ్జ గంగాభవాని, దానేటి పద్మజీ, గాలి కృష్ణారావు, బి.నాగరాజు, సైని వల్లభ, కొరికాన శంకర్, డొక్కరి శంకర్, రవి శంకర్ గుప్తా, మల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పలువురు చేరిక

మున్సిపాలిటీ పరిధిలోని చినబడాంలో నెయ్యిల మోహనరావు, కమ్మినేని జగదీష్, శాసనపురి శ్యామ్, నౌగాపు విశ్వనాథం, కాస సాయి, కూర్మాపు అరుణ, పి.యుగంధర్, జన్ని రాజేష్, కూర్మాపు లోకనాథం, సిడి మోహనరావు, యలమ లోకనాతం, కొండల కేశవరావు, కొండల లోకేష్, కొత్తపల్లి వెంకటరమణ, కూర్మాపు సూర్యనారాయణ, గోవిందు, సిగలపల్లి మోహనరావు, గున్న రమణ, సింహాచలం, సోపేటి రవి, కుర్మాపు సాగర్, కుర్మాపు చంద్రయ్య, కుర్మాపు నారాయణ, కోరాడ రమేష్ టిడిపిలో చేరారు.

విజయ విస్తృత ప్రచారం

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ బుధవారం విస్తృతంగా ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమం అమలు కావాలంటే మళ్లీ జగనే సిఎం కావాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, సెల్లా సుగుణ, సాలీనా ఢిల్లీ, ఉప్పాడ చిన్నబాబురెడ్డి, ప్రకాశరావు పట్నాయక్, ప్రదీప్, కాళ్ల సత్యం పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న విజయ



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అశోక్

మరో అవకాశం ఇవ్వండి

కవిటి: ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ఎమ్మెల్యే అశోక్ ప్రచారంలో జోరు పెంచారు. నియోజకవర్గ నలువైపులా నాయకులను పంపించి ప్రచారం సాగిస్తున్నారు. అందులో భాగంగా మండలంలోని బొర్రపుట్టుగ, శ్రీహరిపురం గామాల్లో బుధవారం ప్రచారం చేశారు. కవిటిలో ఎలక్ట్రికల్ యునియన్‌తో సమావేశమ య్యారు. మరోవైపు కుసుంపురంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు ఆధ్వర్యాన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేశానని అన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. టిడిపి, జనసేన నాయకులు బెందాళం రమేష్, లోల్ల శ్రీను, అంగ సురేష్, బార్ల ప్రదీప్, ఆరింగి రాజు, తిరుమల, రంగారావు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వాన్ని అంతమొందించాలి

ప్రజాశక్తి- పొందూరు

రాష్ట్రాన్ని అదోగతిపాలు చేసిన అవినీతి వైసిపి ప్రభుత్వాన్ని అంతమొందించాల్సిన సమయం వచ్చిందని నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. పొందూరు, ఆమదాలవలస మండలాల్లోని పలు గ్రామాల్లో శంఖారావం కార్యక్రమంలో బుధవారం రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని తుంగపేట, గోరింట, గోకర్ణపల్లి, తాడివలస, గంగ్రేడు, బొడ్డేపల్లి, మొదలవలస, సింగూరు, కింతలి, కనిమెట్ట, రాందాసుపురం గ్రామాలతో పాటు ఆమదాలవలస మండలంలోని లొద్దలపేట, బెలమాం, నెలిమెట్ట గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మేనిఫెస్టోలో పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహనరావు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గేదెల శ్రీనివాసరావు, టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగనాయకులు, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు చింతాడ కృష్ణ వాసుదేవరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ, ఎఎంసి మాజీ చైర్మన్ అన్నెపు రాము, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు పాల్గొన్నారు.



గోరింటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న రవికుమార్

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం వివరాలు

పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ కేంద్రం వివరాలు	పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ ఏర్పాటు చేసిన ప్రదేశం	ఉపయోగించు కోవాల్సిన ఎన్నికల సిబ్బంది వివరాలు
జిల్లా కేంద్రం పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ కేంద్రం	ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషుల), శ్రీకాకుళం.	ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగిన ఎన్నికల సిబ్బంది
ఇచ్ఛాపురం నియోజకవర్గ పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ కేంద్రం	ప్రభుత్వ ఉన్నత (బాలికల) పాఠశాల, ఇచ్ఛాపురం	నియోజకవర్గంలో ఓటు కలిగిన ఎన్నికల సిబ్బంది
పలాస నియోజకవర్గ పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ కేంద్రం	ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలాస	నియోజకవర్గంలో ఓటు కలిగిన ఎన్నికల సిబ్బంది
టెక్కలి నియోజకవర్గ పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ కేంద్రం	ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలి	నియోజకవర్గంలో ఓటు కలిగిన ఎన్నికల సిబ్బంది
పాతపట్నం నియోజకవర్గ పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ కేంద్రం	ఎపి మోడల్ స్కూల్, పాతపట్నం	నియోజకవర్గంలో ఓటు కలిగిన ఎన్నికల సిబ్బంది
శ్రీకాకుళం నియోజకవర్గ పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ కేంద్రం	ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషుల), శ్రీకాకుళం.	నియోజకవర్గంలో ఓటు కలిగిన ఎన్నికల సిబ్బంది
ఆమదాలవలస నియోజకవర్గ పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ కేంద్రం	ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆమదాలవలస	నియోజకవర్గంలో ఓటు కలిగిన ఎన్నికల సిబ్బంది
ఎచ్చెర్ల నియోజకవర్గ పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ కేంద్రం	ప్రభుత్వ ఉన్నత పాఠశాల, (పోలీస్ క్వార్టర్స్), ఎచ్చెర్ల	నియోజకవర్గంలో ఓటు కలిగిన ఎన్నికల సిబ్బంది
నరసన్నపేట నియోజకవర్గపోస్టల్ బ్యాలట్ ఫెసిలిటేషన్ కేంద్రం	ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నరసన్నపేట	నియోజకవర్గంలో ఓటు కలిగిన ఎన్నికల సిబ్బంది



ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న అన్నాజీరావు

కాంగ్రెస్‌ను ఆదరించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

కాంగ్రెస్ పార్టీతోనే పేదల బతుకుల్లో వెలుగులు విరజిల్లుతాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సనపల అన్నాజీరావు అన్నారు. బుధవారం పురపాలక సంఘ పరిధిలోని 22వ వార్డు వెంకయ్య పేట, మండలంలోని బొబ్బిలిపేట, తురక పేటలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదల కోసం చేపట్టిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లఖినేని నారాయణరావు, బొడ్డేపల్లి శ్రీనివాసరావు, లఖినేని సునీల్, సనపల వాసుదేవరావు, సనపల వరద రాజులు, రమణ, నాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు.

తేదీల వారీగా షెడ్యూల్ వివరాలు

ఎన్నికల సిబ్బంది వివరాలు	నిర్దేశించిన తేదీ
ప్రిసైడింగు అధికారులు (పిఒలు) సహాయ ప్రిసైడింగు అధికారులు (ఎపిఒలు) సూక్ష్మ పరిశీలకులు (ఎంఒలు) పోలీస్ సిబ్బంది (ఇంటి ఓటింగ్) ఇతర టీమ్స్ (డిఇఎంసి, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, ఎఇఒ, ఎటి, ఎంసిసి, విఎస్‌టి, విఎస్‌టి, వివిటి) కంట్రోల్ రూమ్ సిబ్బంది	4.5.2024
ఇతర పోలింగ్ అధికారుల (ఒపిఒలు) సెక్టార్ అధికారుల (ఎస్ఒలు) ఇతర టీమ్స్ ((డిఇఎంసి, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, ఎఇఒ, ఎటి, ఎంసిసి, విఎస్‌టి, విఎస్‌టి, వివిటి) కంట్రోల్ రూమ్ సిబ్బంది	5.5.2024
పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో ఉన్న ప్రైవేటు డ్రైవర్స్ (అద్దె) ఎపిఎస్ఆర్‌టిసి డ్రైవర్లు ఎన్నికల విధులలో ఉన్న వీడియో గ్రాఫర్స్ ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు	6.5.2024
ఇతర జిల్లాలలో ఓటు హక్కు కలిగిన ఎన్నికల సిబ్బంది (జిల్లా స్థాయి కేంద్రం)	6.5.2024
ఇతర జిల్లాలలో ఓటు హక్కు కలిగిన ఎన్నికల సిబ్బంది మినహా పైన పేర్కొన్న ఎన్నికల సిబ్బందికి (రిజర్వ్ తేదీ)	7.5.2024

గెలుపునకు కష్టపడి పనిచేయాలి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

వైసిపి అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ కోరారు. స్థానిక ఆదిత్య కల్యాణ మండపంలో కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయితే టెక్కలి పారిశ్రామిక వాడగా మారుతుందని తెలిపారు. నాలుగుసార్లు ఎమ్మెల్యే గెలిచి ఈ నియోజకవర్గంలో ఏమి చేశారని ప్రశ్నించారు. శాసనసభలో జగనన్నకి విమర్శించడం తప్ప టెక్కలి సమస్యలపై ఒకరోజేనా ప్రశ్నించారా? అని నిలదీశారు. అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడులను ఓడించి దువ్వాడ శ్రీనివాస్‌ను, నన్ను గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ మాట్లాడుతూ రూ.4,200 కోట్లతో మూలపేట పోర్టు వైసిపి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. నాడు-నేడుతో పాఠశాలల అభివృద్ధి, సచివాలయాలు, హెల్త్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలు అభివృద్ధి టిడిపి నాయకులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా చౌక్ భారీ ఆరోపణలు మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాయలు వెంకటరెడ్డి, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దువ్వాడ శ్రీనివాస్


ఇంటింటా ప్రచారం చేస్తున్న ప్రమీల

ఇంటింటా ప్రమీల ప్రచారం

ప్రజాశక్తి- ఆమదాలవలస

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతోనే మహిళా సంక్షేమం సాధ్యమని పొందూరు మాజీ ఎంపిపి కూన ప్రమీల అన్నారు. బుధవారం పట్టణంలోని రెండవ వార్డు కృష్ణాపురంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి పోస్టర్లను పంపిణీ చేస్తూ రానున్న ఎన్నికల్లో టిడిపి తరపున అసెంబ్లీకి పోటీ చేస్తున్న కూన రవికుమార్‌ను, లోక్‌సభకు పోటీ చేస్తున్న కింజరాపు రామ్మోహన్ నాయుడుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి చాలా సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయుడు ప్రకటించారని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీతా సాగర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూన వెంకట రాజ్యలక్ష్మి, టిడిపి నాయకులు కూన బానోజీరావు, అప్పలనాయుడు, సంపదరావు మురళి, గురుగుబెల్లి నాగేశ్వరరావు, పాతిన గడ్డెయ్య, బోయిన సునీత పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే వైసిపి రావాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే వైసిపి ప్రభుత్వం రావాలని వైసిపి యువనేత ధర్మాన రామ్మోహర్ నాయుడు అన్నారు. మండలంలోని రాయపాడు, వాకల వలసలో ఉపాధిహామీ కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేనిఫెస్టోలో 99 శాతం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ధర్మాన ప్రసాదరావును గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన మాజీ సర్పంచ్

ప్రజాశక్తి- ఆమదాలవలస

బూర్జ మండలం అల్లెన పంచాయతీ మాజీ సర్పంచ్ గేదెల బాల చంద్రమౌళీశ్వరరావు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. బుధవారం కూటమి అభ్యర్థి కూన రవికుమార్ సమక్షంలో ఆయన స్వగృహం వద్ద పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌కు రవికుమార్ టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ సర్పంచ్ మౌళి మాట్లాడుతూ ఐదేళ్లలో వైసిపి మండల అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వావిలపల్లి సీతారాం బాబు రాంజీ, లచ్చయ్యపేట మాజీ సర్పంచ్ గిరడ హరిబాబు పాల్గొన్నారు.

ఎండలపై అప్రమత్తంగా ఉండాలి

లావేరు: భానుడు ప్రతాపంతో ఎండలతో పాటు వేడిగాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బుడతవలస సచివాలయం కార్యదర్శి రామినాయుడు, ఎఎన్ఎం ఎచ్చెర్ల భవానీలు గ్రామస్తులకు సూచించారు. బుధవారం గ్రామంలో వేసవితాపంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరు బయటకు వెళ్లే వారు ఉదయం 11 గంటల లోపలే పనులు ముగించుకోవాలని, కాటన్ దుస్తులు ధరించాలని, తలకు టోపీ పెట్టుకోవాలని, తాగునీరు చెంతనే తీసుకువెళ్లలన్నారు. వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, మజ్జిగ, చల్లని పానీయాలు, కొబ్బరి నీరు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కార్యదర్శి, ఎఎన్ఎం

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి- నరసన్నపేట

మే డే 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పట్టణంలోని జట్టు కళాసి యూనియన్, శ్రీకనక దుర్గాభవాని సైకిల్, టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ యూనియన్ సభ్యులు బుధవారం నిర్వహించారు. వీరి ఆహ్వానం మేరకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులకు అండగా ఉంటామని, వారి అభివృద్ధి, సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉందని అన్నారు. టిడిపి హయంలో యూనియన్ సభ్యులకు స్థలాలు కేటాయించి, భవనాలు మంజూరు చేశామని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో సహాయ సహకారాలు కావాలని కోరారు. డిసిసిబి మాజీ చైర్మన్ డోల జగన్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు, ఉపాధ్యక్షులు కృష్ణబాబు, బాలభూపాల్ నాయుడు, ముసలినాయుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమణమూర్తి

వైసిపి ప్రభుత్వంలో బిసిలకు ప్రాధాన్యత


మాట్లాడుతున్న ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వైసిపి ప్రభుత్వం బిసిలకు ప్రాధాన్యం ఇచ్చిందని, సిఎం జగన్ ముఖ్యంగా కాళింగ సామాజిక తరగతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. అందులో భాగంగా గతంలో దువ్వాడ శ్రీనివాస్, ఈసారి పేరాడ తిలక్‌లకు ప్రాధాన్యత క్రమంలో ఎంపీ టిక్కెట్లు ఇచ్చారని ఈ ప్రాధాన్యతను నిలుపుకునేందుకు తిరిగి జగన్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి తిలక్‌ను ఎంపీగాను, శ్రీకాకుళం నియోజక వర్గంలో తనను గెలిపించాలన్నారు. బుధవారం నగరంలోని ప్రైవేటు హోటల్‌లో జరిగిన ఆత్మీయ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కళింగ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ దుంపల రామారావు ఈసభకు అధ్యక్షత వహించారు. జిల్లాలో బలమైన సామాజిక వర్గం కాళింగులని, వారి కుటుంబాలతో తమ కుటుంబానికి అత్యంత సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు. నరసన్నపేట నియోజక వర్గంలోనే కాక శ్రీకాకుళం నియోజక వర్గంలో తనకు అండగా నిలచారన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌ను గెలిపించే గురుతరమైన బాధ్యత భుజాన ఎత్తుకోవాలన్నారు. ఈ సమావేశంలో రిటైర్డు న్యాయమూర్తి పప్పల జగన్నాథరావు, గుంట తులసీరావు, రిటైర్డు జాయింట్ కలెక్టర్ నరసింహమూర్తి, దుప్పల వెంకట్రావు, డాక్టర్ పైడి మహేశ్వరరావు, చౌదరి సతీష్, బిసి నాయకులు పైడి చందు, బిర్లంగి రామ్మోహన్, గుంట జ్యోతి, సీపాన మహేంద్ర పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' పై ప్రచారం

ప్రజాశక్తి- ఆమదాలవలస

రాష్ట్రంలో ఐదేళ్లుగా అసమర్థ పాలనను కొనసాగించిన వైసిపి ప్రభుత్వాన్ని అంతమొందించాలని మండల టిడిపి నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, నూక రాజు, సనపల ఢిల్లేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని సంత కొత్తవలస, దన్నాన పేట, మునగవలసలో సూపర్ సిక్స్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనకు స్వస్తి పలికి రాష్ట్ర భవిష్యత్‌ను కాపాడాల్సిన బాధ్యత ఓటర్లపై ఉందన్నారు. టిడివి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూన రవికుమార్, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కింజరాపు రామ్మోహన్ నాయుడును సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నెపు భాస్కరరావు, బగాది రామినాయుడు, కోరుకొండ రమణమూర్తి, గొర్లె సూర్యం, లక్ష్మణరావు పాల్గొన్నారు.


చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సరుబుజ్జిలి: టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు నూక ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని మతలబుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రాంబాబు, కోటేశ్వరరావు, నందివాడ గోవిందరావు, లావేటి పూర్ణారావు, వెంకట రమణ, సూర్యనారాయణ, సింహాచలం, సంజీవరావు, గణపతిరావు పాల్గొన్నారు.

వ్యక్తిగత దూషణలు సరికావు

ప్రజాశక్తి- పలాస

టిడిపి అభ్యర్థి గౌతు శిరీష మున్సిపాలిటీ పరిధిలోని సూదికొండ ప్రాంతం పర్యటనలో స్థానిక కౌన్సిలర్ ప్రతినిధిగా ఉన్న తనపై వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని, శిరీష పద్ధతి మార్చుకోకపోతే తామూ ఎదురు దాడికి సిద్ధమని 19వ వార్డు కౌన్సిలర్ శిష్టి బృందావతి, కౌన్సిలర్ ప్రతినిధి శిష్టి గోపి అన్నారు. కాశీబుగ్గ సూదికొండలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. తాను వార్డులో కబ్జాలు, దౌర్జాన్యాలు, రౌడీయిజం చేస్తున్నానని శిరీష ఆరోపించారని, ఆ ఆరోపణలు రుజువు చేయగలిగితే తాను టిడిపి జెండా పట్టుకొని తిరుగుతానని అన్నారు. రుజువు చేయలేకపోతే మీరు పోటీ నుంచి తప్పుకుంటారా? అని సవాల్ విసిరారు. శిరీష మాటలు స్థానిక మహిళలకే నచ్చక వెనుతిరిగి వచ్చేశారని అన్నారు. ఆరోపణలు చేసిన శిరీషకు నిజంగా తెగువు ఉంటే సూదికొండ ప్రాంతం మొత్తం ప్రచారం చేయకుండా మధ్యలో చైతన్యరథం దిగి దొంగచాటున కారులో వెళ్లిపోవాల్సిన అవసరం ఏమి ఉందన్నారని ప్రశ్నించారు. 60 ఏళ్లు పాలించిన మీ కుటుంబం సూదికొండకు చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో బగాది సింహాచలం, ప్రకాష్, వి.భాస్కర్, సీపాన శ్రీరాములు, ఉజ్జాల ఆదినారాయణ, శ్రీను, మల్లేసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు

ప్రజాశక్తి- టెక్కలి

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు మేలుచేకూరుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి కిల్లి కృపారాణి అన్నారు. మండలంలోని లింగాలవలస, బలరాంపురం, పోలవరం పరిసర గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న నిత్యావసర వస్తువులు, జీవన విధానంలో చోటుచేసుకుంటున్న కారణాలు, ప్రభుత్వ పోకడలు ఏ రీతిన ఉన్నాయో వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు. జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ కిల్లి రామ్మోహన్‌రావు, పొట్నూరు ఆనందరావు, టి.బి.జె.గుప్త, అభిషేక్, చోక్కాకుల జీవన్‌కుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

జగన్‌తోనే సంక్షేమం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రావాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. పట్టణంలో 9,10,23 వార్డులకు చెందిన రాజీనామా చేసిన వాలంటీర్లతో, గృహ సారథులతో బుధవారం సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికలో రాజీనామా చేసిన వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. మళ్లీ వాలంటీర్ల వ్యవస్థ రావాలన్నా వైసిపి ప్రభుత్వం అధికారంలో రావాలన్నారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పార్టీ అభ్యర్థులు ఇద్దరినీ గెలిపించాలని కోరారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, వార్డు కౌన్సిలర్లు బచ్చు జగన్, తేజేశ్వరరావు, ప్రదీప్ పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సభ్యులు

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని యువతరం సేవా సమితి అధ్యక్షుడు చింత మురళి అన్నారు. మండలంలోని గోవిందపురం శివాలయం ఆవరణలో ఇటీవల పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బుధవారం సన్మానించారు. అంతరం బహుమతులు, షీల్డ్‌లను అందజేశారు. వజ్రపుకొత్తూరు, పలాస, నందిగాం, మందస మండలాల్లో మండలస్థాయిలో నిలిచిన వారికి ప్రథమ బహుమతి రూ.3 వేలు, ద్వితీయ బహుమతి రూ.2 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి గొరకల సునీల్, కెంగువ రాంబాబు, బత్తిని విఘ్నేష్, బత్తిని లక్ష్మణరావు, కోడి నీహల్, దుర్గారావు, గున్న వెంకటరావు, అజయ్‌కుమార్, జి.చిన్నారావు, కొంచాడ దర్మారావు, గోవిందరావు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన

టెక్కలి: వివిధ ప్రయివేట్ కంపెనీల్లోను, పరిశ్రమల్లోను పనులు చేస్తున్న కార్మికులు తమకు అవసరమైన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి మల్లాతేజ చక్రవర్తి అన్నారు. కార్మిక దినోత్సవం సంధర్భంగా స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపంలో బుదవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సునుద్దేశించి మాట్లాడారు. ప్రతిఒక్క కార్మికుడూ ఈ-శ్రమ్ పోర్టల్ తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఇన్సూరెన్స్ వినియోగం, వాటి ఆవశ్యకత వంటివాటిపై అవగాహన ఉండాలన్నారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దివ్వల వివేకానంద, అసిస్టెంట్ కార్మిక అధికారి ఆర్.రాధాకుమారి, టౌన్ ఎస్ఐ లక్ష్మి, సిఐటియు నాయకులు షణ్ముఖరావు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు అండగా ఉంటా

ఇచ్ఛాపురం: ఆటో కార్మికులకు అండగా ఉంటానని, మరోసారి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే అశోక్ అన్నారు. మండలంలోని లొద్దపుట్టి ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌లో లగేజ్ ఆటో యూనియన్ నాయకులతో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆటో యూనియన్ల సమస్యల పరిష్కారానికి ముందుంటానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పూర్తి మద్దతు ప్రకటించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో లగేజ్ ఆటో యూనియన్ సంఘాల ప్రెసిడెంట్లు, సెక్రెటరీలు, డ్రైవర్లు పాల్గొన్నారు.

కార్మికుల ఐక్యతా దినం మేడే


పలాస : మాట్లాడుతున్న గణపతి


కొత్తూరు : మాట్లాడుతున్న సిర్ల ప్రసాద్


టెక్కలి రూరల్ : జెండాను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు


కోటబొమ్మాళి : జెండాను ఎగురవేస్తున్న నాయకులు

ప్రజాశక్తి- పలాస

కార్మికుల ఐక్యతా దినం మేడే అని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి అన్నారు. కాశీబుగ్గ బస్టాండ్, కాశీబుగ్గ మేధర వీధి, లేబర్ కాలనీ మేదే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంబటి ఆనందరావు, కె.చంద్రయ్య, జయరాం, బి.సునీత, పి.భూదేవి, పి.శశిరేఖ, పద్మ, ఎన్.ఢిల్లేశ్వరి పాల్గొన్నారు. బొడ్డపాడులో అమరుల స్మారక మందిరం వద్ద మే డే జెండాను ప్రగతిశీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యాన శ్రామికవర్గ అరుణ పతాకాన్ని రాము మేస్త్రి ఆవిష్కరించారు. పికెఎస్ జెండాను సభ్యులు కారి పురుషోత్తం ఆవిష్కరించారు. కోసంగిపురం పార్టీ కార్యాలయంలో ఆవరణలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్, ఎఐసిసిటియు కార్మిక, కర్షక మహిళా సంఘాల ఆధ్వర్యాన రైతు సంఘం నాయకులు మద్దిల రామారావు, ఎఐసిసిటియు నాయకులు దున్న శ్రీనివాస్, ఐప్వా మహిళా నాయకురాలు కోనారి ఈశ్వరమ్మలు జెండాను ఆవిష్కరించారు. చిన్ననీలావతిలో కుమార్ అన్న జయ అక్క స్మారక భవనం వద్ద ఐఎఫ్‌టియు నాయకులు పోతనపల్లి మల్లేశ్వరరావు, బర్ల గోపి జెండా విష్కరించారు.

నరసన్నపేట : పట్టణంలోని ఆదివారంపేటలో భవన నిర్మాణ కార్మికులు సంఘం, ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఉన్న ట్రాన్స్‌పోర్ట్ వర్కర్ల యూనియన్ నాయకులు వేర్వేరుగా మే డే వేడుకలు నిర్వహించారు. ముందుగా మే డే జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఆర్.సురేష్‌బాబు, వై.చలపతిరావు, కాల నరసింహ, రాజశేఖర్, అక్కు నాయుడు, టి.లక్ష్మణరావు, మోహనరావు, నీలరాజు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండలంలోని చాపర సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్య మే డే సందర్భంగా జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో దారపు దామోదర్, కె.నారాయణ, వెంకట్రావు, మల్లేష్ పాల్గొన్నారు.

కొత్తూరు : ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ఎర్ర జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు నిమ్మక అప్పన్న, కార్మిక సంఘం నాయకులు ఎస్.ధనలక్ష్మి, ఎస్.గౌరమ్మ, కె. జ్యోత్స్న, జలజాక్షి, ఉత్తర శ్రీలత, నిర్మల, రమేష్, రాము, రామకృష్ణ, వెంకటమ్మ, ప్రమీల పాల్గొన్నారు.

నందిగాం : స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణం వద్ద మే డే సందర్భంగా సిపిఎం మండల నాయకులు పి.సాంబమూర్తి జెండాను ఎగువేశారు. ఆదిలక్ష్మి, కె.అన్న పూర్ణ, పి.మల్లేశ్వరి, వి.హిందుమతి, పి.పద్మ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : శానిటేషన్ మస్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన మే డే వేడుకల్లో సిఐటియు కన్వీనర్ రమేష్‌పట్నాయక్, పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్థానిక పెద్ద చెరువు వద్ద మే డే సందర్భంగా సిఐటియు టెక్కలి డివిజన్ కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు, మండల కార్యదర్శి గొండు నీలన్న జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుండా నీరన్నబోర, శ్రీను, సనపల ఆనంద్, సిహెచ్.వెంకటరావు, గురువులు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: టెక్కలిలో సిఐటియు ఆధ్వర్యాన మే డే ఉత్సవాలు నిర్వహించారు. భవణ నిర్మాణ కార్మికులు, వాటర్ సప్లయి, గ్రానైట్, ఎలక్ట్రికల్ కార్మికులు పాల్గొన్నారు.


వజ్రపుకొత్తూరు : మాట్లాడుతున్న ఆనందరావు


ఇచ్ఛాపురం : నినాదాలు చేస్తున్న సిఐటియు నాయకులు


నరసన్నపేట : మాట్లాడుతున్న సురేష్‌బాబు


మెళియాపుట్టి : మాట్లాడుతున్న సూరయ్య


నందిగాం : ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

అనంతరం కళాకారులు ఆట, పాటలు అనంతరం మే డే ఉపన్యాసాలు, జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో నంబూరు షణ్ముఖరావు, కొల్లి యల్లయ్య, జనవిజ్ఞాన వేదిక కుప్పిలి కామేశ్వరరావు, స్టాలిన్, బగాది వాసు, సత్యమూర్తిలు, బమ్మిడి అప్పన్న, తిర్లంగి అప్పన్న, ఉత్తర, ధర్మరాజు, దవళ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని నువ్వలరేవులో నిర్వహించిన మే డే వేడుకల్లో బి.ఆనందరావు, కె.వెంకట రావు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పర్లాకిమిడి : పర్లాకిమిడి, కాశీనగర్ పట్టణాల్లో మే డే సందర్బంగా జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గజపతి డిస్ట్రిక్ట్ మోటార్ ట్రాన్స్‌ఫోర్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కోడూరు రామరాజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ మాల బిసోయి, ఉపాధ్యక్షులు దానాన జగన్నాథరావు, కోశాధికారి కె.బాలరాజు పాల్గొన్నారు. కాశీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ మజదూర్, సభ జిల్లా కార్యదర్శి కేదార్ సబర్ పాల్గొన్నారు.

కంచిలి : కంచిలిలో మేడే వేడుకల్లో భాగంగా జెండాను ఎగురవేశారు. సిఐటియు నాయకులు పాల్గొన్నారు.


కంచిలి : నినాదాలు చేస్తున్న సిఐటియు నాయకులు


మాట్లాడుతున్న విజయ

ఒక్క అవకాశం ఇవ్వండి


ప్రజాశక్తి- సోంపేట

వచ్చే ఎన్నికల్లో తనకు ఒక అవకాశం ఇచ్చి అశ్వీరదించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి పిరియా విజయ లోకనాదీశ్వర కళాసి సంఘ నాయకులను కోరారు. ఈ మేరకు పట్టణంలో కళాసి సంఘ నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే అందరికీ న్యాయం చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు, వైసిపి నాయకులు పొడుగు కామేశ్వరరావు, పిట్ట రాజు, రమేష్, గోవింద్ ఢిల్లీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- కవిటి

కవిటిలో కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ కోసం రాజపురం నుంచి వేస్తున్న 33 కెవి లైన్ పనుల నిమిత్తం గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ జి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 11కెవి కవిటి టౌన్ లైన్ మైంటేనెన్స్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో కవిటి, కవిటికొత్తూరు, ప్రగడపుట్టుగ, రామయ్యపుట్టుగ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని అన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.


మాట్లాడుతున్న వెంకట్రామన్

పింఛనుదారులు ఆందోళన చెందొద్దు

ప్రజాశక్తి- పలాస

మండల పరిషత్ కార్యాలయాన్ని జెడ్‌పి డిప్యూటీ సిఇఒ ఆర్.వెంకట్రామన్ బుధవారం పరిశీలించారు. ఈ మేరకు కార్యాలయం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలు సక్రమంగా నిర్వహించి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలన్నారు. జిల్లాలో 77,929 మంది లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేయగా, మూడు గంటల సమయానికి 81 శాతం పంపిణీ చేశామని చెప్పారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ కాకపోయినా ఎవరూ ఆందోళన చెందనవసరం లేదన్నారు. సాంకేతిక కారణాల వల్ల పింఛన్ల డబ్బులు బ్యాంకులో జమ కాకపోతే మరో రెండు రోజుల్లో లిస్టులు వస్తాయని, వాటిని అనుగుణంగా మరలా సచివాలయం ఉద్యోగులు ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తారని చెప్పారు. ఆయనతో పాటు ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావు ఉన్నారు.

విజయ గెలుపే లక్ష్యం

సోంపేట : మండలంలోని ఎం.జి.పురం, సుంకిడి, కొర్లాం పంచాయతీల్లో ఎంపిపి నిమ్మన దాసు ఆధ్వర్యాన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి జగన్ ప్రకటించిన మేనిఫెస్టోను, గత ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.భాస్కరరావు, ఎస్.హరీష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిపి దాసు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి- నరసన్నపేట

నియోజకవర్గ, పట్టణ అభివృద్ధి ఎన్‌డిఎతోనే సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తి అన్నారు. ప్రజాగళం రా కదలి రా... టిడిపి పిలుస్తుంది రా అనే పిలుపు మేరకు వైసిపి నుంచి టిడిపిలోకి పలువురు చేరారు. వీరికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ప్రభుత్వాస్పత్రి డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు ముద్దాడ బాలభూపలనాయుడు, ముద్దాడ రఘుపతినాయుడు, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.


టిడిపి కండువా వేస్తున్న రమణమూర్తి

అపోహలు వద్దు... అండగా ఉంటా

ఎమ్మెల్యే బెందాళం అశోక్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

జన సైనికులకు ఏ కష్టం వచ్చిన నేను ఉన్నా, సొంత సోదరుడిలా అండగా ఉంటానని కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే బెందాళం అశోక్ హామీనిచ్చారు. స్థానిక రోటరీ కమ్యూనిటీ భవనంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు అధ్యక్షతన బుధవారం రాత్రి జన సైనికులతో సమన్వయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జనసేన కార్యకర్తలు మాట్లాడుతూ పదేళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్నామని, అలాగే గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తన విజయానికి కృషి చేస్తున్న జనసేన కార్యకర్తలను ఎలా విస్మరిస్తానని అన్నారు. భవిష్యత్‌లో నియోజకవర్గం అభివృద్ధికి, ఇతర సమస్యల పరిష్కారానికి ఉమ్మడి నిర్ణయాలు తీసుకుంటానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సమిష్టి కృషితో అఖండ విజయం సాధించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో లోల్ల రాజేష్, దుర్యోధనరెడ్డి, నాగుల హరిబెహరా, ఈశ్వరరావు, నీలవేణి, పార్టీ పరిశీలకులు రామారావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్, పాల్గొన్న జనసైనికులు


రహదారి మధ్యలో గొయ్యిపై ఏర్పాటు చేసిన సిమెంట్ పలకలు

సిమెంట్ పలకలతో గొయ్యి మూశారు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- పొందూరు

మండలం మలకాంలో ప్రమాదకరంగా ఉన్న తాగునీటి సరఫరాకు సంబంధించిన వాల్ ఉన్న గొయ్యిను సిమెంట్ పలకలతో పంచాయతీ అధికారులు మూసివేశారు. ఏప్రిల్ 22న 'ప్రమాదం పొంచి ఉన్నా పట్టించు కోరా..!' అంటూ ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. కొంతకాలంగా తాగునీటి సరఫరాకు సంబంధించి వాల్ ఉన్న గోయ్యిపై మూత లేకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయంటూ గ్రామస్తులు ఆవేదనను వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పంచాయతీ సెక్రటరీ వెంకటేష్ గొయ్యిపై సిమెంట్ పలకలను ఏర్పాటు చేశారు. దీంతో ఎట్టకేలకు సమస్య పరిష్కారం కావడంపై గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.


రక్తదానం చేస్తున్న డ్రైవర్స్ అసోషియేషన్ ప్రతినిధులు

డ్రైవర్ల రక్తదానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

శ్రామికులు రక్తదానం చెయ్యటం హర్షణీయమని జిల్లా రవాణాశాఖ ఉప కమిషనర్ ఎ.చంద్రశేఖరరెడ్డి అన్నారు. బుధవారం రెడ్‌క్రాస్ కార్యాలయంలో శ్రీకాకుళం డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన మేడే సందర్భాన్ని పురష్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈశిబిరాన్ని నగర ట్రాఫిక్ సిఐ అవతారం, ఆర్‌టిఒ పి.వి.గంగాధరరావులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో 30 మంది డ్రైవర్లు రక్తదానం చేశారు. డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాడ గణపతి ఆధ్వర్యాన జరిగిన ఈ శిబిరంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు పాల్గొని మాట్లాడారు. జిల్లాలో రక్తం కొరత ఎక్కువగా ఉందని, యువత వీరిని స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. ఈ శిబిరంలో అసోషియేషన్ సహాధ్యక్షులు పర్ల రాము, ప్రధాన కార్యదర్శి పమ్మిన నరేష్, సహాయ కార్యదర్శి కిల్లి రాము, కోశాధికారి బోనెల శంకరరావు, గౌరవ సలహాదారులు కళ్లేపల్లి లక్ష్మీపతిరావు, ప్రచార కార్యదర్శిలు హేమంత్ కుమార్, జగదీష్ కుమార్ పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

ప్రజాశక్తి- పొందూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అక్రమ మద్యం రవాణాపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్‌పి డి.గంగాధరం అన్నారు. ఎస్ఇబి సర్కిల్ స్టేషన్‌ను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మద్యం దుకాణాల సమీపంలో, అనుమానాస్పద దుకాణాలు వద్ద ముమ్మరంగా తనిఖీలను చేపట్టాలని సిబ్బందికి ఆయన సూచించారు. అనంతరం స్టేషన్‌లో దస్త్రాలను పరిశీలించారు. ఈయన వెంట ఎస్ఐ ఇ.రామకృష్ణ, సిబ్బంది ఉన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఇబి అడిషనల్ ఎస్పి గంగాధరం

నేటి నుంచి మత్స్యకార భరోసా గణన

- ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల వద్ద నమోదు
- 204 గ్రామాల్లో జీవిస్తున్న మత్స్యకారులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో 183 కిలోమీటర్ల పొడవున విస్తరించి ఉన్న సముద్ర తీరంలో చేపల వేట సాగించే మత్స్యకారుల ఎన్యూమరేషన్ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుంది. పాదేశిక సముద్ర జలాల్లో చేపలవేట చేయు యాంత్రిక పడవలు, మెకనైజడ్ మోటారు బోట్లు ద్వారా నిర్వహించే అన్ని రకాల చేపల వేటను గత నెల 15 నుంచి జూన్ 14 వరకు ప్రభుత్వం నిలుపుదల చేసింది. సముద్ర జలాల్లో వివిధ చేప, రొయ్యల జాతులు సంతానోత్పత్తి కాలంలో తల్లి చేపలు, రొయ్యలను సంరక్షించి, వాటి సంతతి పెరుగుదలకు ఈనిషేధ కాలం దోహదపడుతుంది. నిషేధ ఉత్తర్వులను దిక్కరించి చేపల వేట సాగిస్తే చట్టపరంగా క్రిమినల్ చర్యలు తప్పవు. వేటసాగించే బోట్లలో మత్స్య సంపదను సీజ్ చేయడంతో పాటు జరిమానా, ప్రభుత్వం ఇస్తున్న డీజల్ రాయితీని రద్దు చేస్తారు. నిషేదాన్ని మత్స్య శాఖ, కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసు లు, నేవీ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మత్స్యకార భరోసా కింద చేపల వేట నిషేదం కాలంలో జీవనోపాధి కోల్పోయిన ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.10వేలు వంతున ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది.

నిబంధనలివే

వేట నిషేద భృతిని చెల్లించేందుకు గతేడాది అక్టోబరు 14 నాటికి రిజిస్టర్ కాబడ్డ లైసెన్సు మోటార్ బోటులో పని చేస్తున్న యజమాని, మరో ఐదురుగు సిబ్బంది ఈ పథకాన్ని పొందడానికి అర్హులు. సాంప్రదాయ తెప్పలు, మోటారు లేని బోటులకు వేట సాగించే ముగ్గురి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరంలో మోటార్ బోట్లు కనీసం 100 లీటర్ల డీజల్ సబ్సిడిని వినియోగించుకుని, కలర్ కోడ్‌ను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. మత్స్యకార భరోసా కోసం దరఖాస్తు చేసుకునే మత్స్యకారులు ప్రభుత్వం ఇస్తున్న ఏ సంక్షేమ పథకం పొందకూడదని నిబంధన విధించారు. అలాగే ఈ ఏడాది మార్చి 31నాటికి 18 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు అర్హులు. అయితే వారికి మత్స్యకార పెన్షన్, సామాజిక పెన్షన్ తీసుకున్నవారు అనర్హులు. అలాగే లబ్దిదారుని కుటుంబ సంవత్సర ఆదాయం గామీణ ప్రాంతాల్లో రూ. 1,20,000, పట్టణ ప్రాంతాల్లో రూ1,44,000 కు మించకూడదు. లబ్దిదారునికి పల్లం భూమి 3 ఎకరాలు, మెట్టు భూమి 10 ఎకరాలకు మించి ఉంటే ఈపథకానికి అనర్హులు. అలాగే లబ్దిదారుని పేరు మీద గాని, వారి కుటుంబ సభ్యుల పేరు మీద నాలుగు చక్రాల వాహనం రిజిస్టరై ఉంటే పథకం వర్తించదు. గృహ అవసరాలకు వాడుతున్న విద్యుత్ వినియోగం నెలకు 300 యూనిట్లు మించినా అనర్హులే. పట్టణ ప్రాంతాల్లో 1,000 చదరపు అడుగులు మించిన ఖాళీ స్థలం ఉన్నా, లబ్దిదారుని కుటుంబంలో ఏ ఒక్కరూ ప్రభుత్వంలో గాని, ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగిగా ఉన్నా, హోంగార్డ్, అప్కోస్ సంస్థల్లో నమోదై ఉన్నా, ఉద్యోగ విరమణ అనంతరం ఫించను పొందుతున్నా వారు అనర్హులు. అలాగే ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారు కూడా అనర్హులే.

గణన ఎక్కడంటే...

మత్స్యశాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి మత్స్యశాఖ జిల్లాలోని అన్ని ఫిష్ ల్యాండింగ్ సెంటర్లలో ఈనెల 2న ఎన్యూమరేషన్ నిర్వహిస్తారు. ఎన్యూమరేషన్ సిబ్బంది నేరుగా హాజరై మత్స్యకారుల వివరాలను నమోదు చేస్తారు. పేర్లు నమోదు సమయంలో ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ (ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్‌తో లింక్ ఉన్నది), బోటు రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు, వాలిడ్ ఫిషింగ్ లైసెన్స్, వినియోగంలో ఉన్న ఫోన్ నెంబర్ నమోదు సమయంలో ఇవ్వాల్సి ఉంటుంది.

కోష్ట పోలింగ్ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి- రణస్థలం

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని కోష్ట పోలింగ్ కేంద్రాన్ని జనరల్ అబ్జర్వర్ తలత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రం పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఎన్నికల అధికారులతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి విజయనగరం జిల్లా రాజాం, బొబ్బిలి, శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన వంటి ఎన్నికల సంబంధిత సమస్యలపై ఫిర్యాదు, సమాచారం కోరేందుకు ఆయా నియోజకవర్గాల పౌరులకు, ఓటర్లుకు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల్లో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా పోలింగ్ నిర్వహించాలనే ఉద్దేశ్యంతో పోటీ చేసే అభ్యర్థి తరపున లేదా ఏదైనా రాజకీయ పార్టీ పేరు మీద ప్రజలకు డబ్బు, మద్యం, కూపన్లు, ఇతర ఉచితాలు, బెదిరింపులు తదితర


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తలత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా

ఫిర్యాదులు మొబైల్ నెంబర్ 9032338136, electionob- servervzm@gmail.com ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఓటర్లు ఫోటోగ్రాఫ్‌లు, షార్ట్ వీడియోలు, వాయిస్ మెసేజ్లు, టెక్ట్స్ మెసేజ్లు తదితరమైన వాటితో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఫిర్యాదుదారులు తాము లేవనెత్తిన సమస్యలపై ప్రత్యుత్తరాలు ఇవ్వడానికి వారి పేరు, ఫోన్ నెంబర్, చిరునామా వివరాలను ఇవ్వాలన్నారు. ఆయనతో పాటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.వి.లక్ష్మణమూర్తి, ఎన్నికల అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపితోనే మత్స్యకారులకు న్యాయం

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

టిడిపితోనే మత్స్యకారులకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని నిమ్మాడలో తన క్యాంప్ కార్యాలయంలో మత్స్యకారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పుడు టిడిపి పెట్టిన మేనిఫెస్టోలో మత్స్యకారులు సముద్రవేట నిషేధం సమయంలో ప్రతి కుటుంబానికీ రూ.20 వేలు చొప్పున ఆర్థికం అందిస్తామని అన్నారు. అలాగే జిఒ నంబరు 217 రద్దు చేస్తామని స్పష్టం చేశారు. బోట్లు మరమ్మత్తులకు ఆర్థికసాయం అందజేస్తామన్నారు.

పలువురు చేరిక

మండలంలోని కురుడు పంచాయతీ రామయ్యపేట


పార్టీలో చేరిన వారితో అచ్చెన్నాయుడు

నుంచి గుంటముక్కల శంకరరావు, రొక్కం అప్పన్న, రొక్కం సింహాచలంతో పాటు 20 కుటుంబాలు, కృష్ణాపురం నుంచి షేక్ బాషతో పాటు 25 కుటుంబాలు, గుదలాం నుంచి కుర్రాయి అప్పన్నతో పాటు 20 కుటుంబాలు, మేఘవరం నుంచి కోరాడ భూజంగరావు, అచ్చయ్యనాయుడుతో పాటు 20 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. వీరికి అచ్చెన్న టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.


ఓటర్లకు పోస్టర్లను పంపిణీ చేస్తూ ఓటును అభ్యర్థిస్తున్న శ్రీరామ్మూర్తి

ఆత్మగౌరవాన్ని నిలబెడతాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే నియోజకవర్గ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ సోదరుడు శ్రీరామ్మూర్తి అన్నారు. బుధవారం పురపాలక సంఘంలోని 8వ వార్డు పరిధిలో బి.ఆర్.నగర్‌లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో సువ్వారి గాంధీకి ఒక్క అవకాశం ఇచ్చి అసెంబ్లీకి పంపించాలని ఓటర్లను కోరారు. ఈ ఎన్నికలు అవినీతికి ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్నాయని, ప్రజలు ఎటువైపు నిలబడతారో తేల్చుకోవాలన్నారు. అవినీతి నాయకులను తరిమి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. గడచిన కొన్నేళ్లుగా అధికారం, అవినీతి కొందరి చేతుల్లో బందీగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కుటుంబ పాలనను పక్కన పెట్టి ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గ రూపు రేఖలను మారుస్తాడని అన్నారు. కార్యక్రమంలో అన్నెపు సూరిబాబు, పేడాడ వైకుంఠరావు, సువ్వారి రాధాకృష్ణ, బొడ్డేపల్లి గోవిందరావు, అన్నెపు సంజయ్, ఇప్పిలి సత్యం, బొడ్డేపల్లి మన్మధరావు, యర్రయ్య పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

నగరానికి చెందిన ఐ టిడిపి నాయకుడు బుక్కా యుగంధర్ వైసిపిలో బుధవారం చేరారు. ఆయనతో పాటు మరో 30 మంది యువకులు మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆధ్వర్యంలో బుధవారం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి ధర్మాన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపితోనే సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని వైసిపిలో చేరినట్టు తెలిపారు. ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి తమవంతు కృషి చేయాలని కోరారు.


పార్టీలో చేరిన వారితో ధర్మాన


ప్రచారం నిర్వహిస్తున్న విజయ

కవిటి: టిడిపి, జనసేన నాయ కులు చెప్పే బూటకపు మాటలు నమ్మొద్దని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్‌తో కలిసి మండలంలోని

బూటకపు మాటలు నమ్మొద్దు

గొర్లెపాడు, పాతకొజ్జిరి, కొత్తకొజ్జిరి పంచాయతీల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లిఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఐదేళ్లుగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికీ నిధులు కేటాయించి అభివృద్ధి చేశామని అన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తామని హామీనిచాచరు. ప్రచారంలో వైసిపి నాయకులు నర్తు నరేంద్ర, శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, మద్దిలి ఈశ్వరరావు, కరగాన వసంత, వల్లభరావు పాల్గొన్నారు.